

# సూర్య

www.suryaa.com



## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 5 | జూలై | 2024 | పేజీలు : 10


## దీన్ని ఆఫీసు అంటారా

ఇన్ని రోజులు అధికారులు ఏం చేస్తున్నారూ

వరంగల్ ఆఫీస్ దుస్థితి ఇలా ఉంటుందా

అధికారుల పై మంత్రి శ్రీధర్ బాబు గరం గరం

2 లో



## ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రగతికి

# కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళిక



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ జిల్లా, జూలై 04, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో వరంగల్ జిల్లా ప్రగతికి కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలుచేస్తున్నామని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ , సీతక్కలు అన్నారు. గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి, ఐఆర్ఆర్ భూసేకరణ, ఓఆర్ఆర్ అలైన్మెంట్, వరంగల్ మాస్టర్ ప్లాన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, టూరిజం స్పాట్ గా ఇనుపరాతి గుట్ట అభివృద్ధి, కాళోజీ కళాక్షేత్రం, జిడబ్ల్యుఎంసి పరిధిలో ప్రధాన నాలాల రిటైనింగ్ వాల్ ల నిర్మాణం, వరద నివారణ చర్యలు, ఇంకుడు మిగతా 2లో..

మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , కొండా సురేఖ, సీతక్క



## సాఫ్ట్‌వేర్ రంగానికి

# ప్రభుత్వం పెద్దపేట

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ జిల్లా, జూలై 04, మేజర్ న్యూస్: సాఫ్ట్ వేర్ రంగానికి పెద్ద పీట వేయాలని ప్రభుత్వ లక్ష్య మని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇండస్ట్రీస్ కామర్స్, శాసన సభ వ్యవహార శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మిగతా 2లో..

విమానాశ్రయ నిర్మాణం కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం

చదువులకు కేంద్రంగా విజ్ఞానానికి నిలయంగా వరంగల్

విదేశాలలో స్థిర పడిన తెలంగాణ ప్రాంత వ్యక్తులు ఇక్కడ నగరాలలో సంస్థలను ఏర్పాటు చేయాలి

రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు






## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి భారీ షాక్

పార్టీ వీడిన మాజీ ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్

ఆయన వెంటే మరి కొంతమంది సీనియర్ నాయకులు

మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో పార్టీలో చేరిక

8లో..



## రామన్నగూడెం గ్రామంలో విషాదం

బర్త్ డే వేడుకల్లో అస్వస్థకు గురి

ఇద్దరు యువకులు

మృతి : ఎస్ఐ సతీష్

4లో..






# సాఫ్ట్ వేర్ రంగానికి ప్రభుత్వం పెద్దపీట

మొదటి పేజీ తరువాయి..

హనుమకొండ లోని రంజిత్ రావులు ఏర్పాటు చేసిన రాక్స్ ఐటీ సొల్యూషన్స్ ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విదేశాలలో స్థిరపడిన మన తెలంగాణ ప్రాంత వ్యక్తులందరూ ముందుకు వచ్చి ఇక్కడ నగరాలలో మీ యొక్క వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయాలని కోరారు. సొంత జిల్లా అనే ఆలోచన చేసి అమెరికాలో స్థిర పడి వ్యాపారం చేస్తూ ఇక్కడ స్థానికులకు సహాయం చేయాలనే లక్ష్యంతో సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. వరంగల్ నగరం కూడా చదువులకు కేంద్రంగా విజ్ఞానానికి నిలయంగా అనేక కళాశాలకు పుట్టినిల్లుగా నిలిచిందని తెలిపారు. ఇక్కడ ఉన్న మానవ వనరులు అమెరికా లేదా ఇతర ప్రదేశాలకు వెళ్ల కుండా వారి ఇంటి వద్దనే సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో ఇక్కడే చిన్న సూక్ష్మ మధ్య తరహా ముఖ్యంగా సాఫ్ట్ వేర్ రంగానికి పెద్ద పీట వేయాలని ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆ లక్ష్యంలో భాగంగానే వరంగల్, ఖమ్మం, కరీంనగర్ తదితర నగరాలలో పూర్తి స్థాయిలో మౌళిక





సదుపాయాలు కల్పిస్తూ ఈ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని తెలిపారు. ఇక్కడ సంస్థలు ఏర్పాటు చేసే వారికి పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. ఇక్కడ ఉన్న విమానాశ్రయ నిర్మాణం పెండింగ్‌లో ఉందని చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే సమస్యను పరిష్కరించి విమానాశ్రయం ఏర్పాటు చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించిన పాలసీని మా ప్రభుత్వం తీసుకొస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో హైదరా బాద్ తరువాత వరంగల్ కు ప్రాధాన్యతను ఇస్తామని ఏ విధంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసామో అంతకంటే మెరుగ్గా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రభుత్వ పరంగా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలను భర్తీ చేయడానికి టీజీపిఎస్సి ద్వారా నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేస్తామన్నారు. ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి కల్పన చేస్తామని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఐటి సొల్యూషన్స్ స్థాపకులు రంజిత్ రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## దీన్ని ఆఫీసు అంటారా



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ జిల్లా, జూలలై 04, దీన్నీ ఆఫీసు అంటారా. ఇన్ని రోజుల ఏం చేస్తున్నారని అధికారులపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కార్యాలయాన్ని మంత్రి ఆకసిక్మంగా తనిఖీ చేశారు. ఆఫీస్ దుస్థితి చూసి గరం గరం అయ్యారు. తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు అయి నా తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వరంగల్ ఆఫీస్ దుస్థితి ఇలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలల్లో ఆఫీస్ మొత్తం ఇన్ఫ్రాస్ట్రక్చర్ పాత ఫైళ్లను డిజిటలైజేషన్ చేసి ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఇల్లీగల్ ఎంక్రోచ్మెంట్ పై న్యాయమైన రిపోర్ట్ తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రిపోర్ట్ పై ఎలాంటి నిర్లక్ష్యం , జాప్యం జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంత్రిగా నేను, అధికారులుగా మీరు ఎలాంటి ఆఫీసు వాతావరణంలో కూర్చొని పని చేస్తున్నామో ప్రతి ఉద్యోగి కూడా అదే వాతావరణంలో కూర్చొని పని చేయాలన్నారు. మంత్రి వెంట వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఈవి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఫ్రీ స్కూల్స్ ట్రైనింగ్స్




పరకాల, జూలై 04, మేజర్ న్యూస్ : పరకాలలో నిర్వహిస్తున్న పూర్వ ప్రాథమిక శిక్షణా తరగతులు గురువారం ముగిసాయి . పరకాల సిడిపిఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో 10 మంది సూపర్ వైజర్ల తో నిర్వహిస్తున్న పూర్వ ప్రాథమిక శిక్షణా తరగతులు గురువారం నాటికి 12వ రోజు కు చేరుకొని ముగిసినట్లు పరకాల సిడిపిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. రెండు బ్యాచ్‌ల వారిగా జాతీయ విద్యా విధానం 2020 రివైజ్డ్ కరికులంపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లు చెప్పారు. ఇందు కు తగిన గదుల వసతులు కల్పించిన గణపతి కళాశాల యాజమాన్యం నర్సింహారెడ్డికి సిడిపిఓ భాగ్య లక్ష్మి ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు హేమలత, శ్రీదేవి,రోజారాణి, పుణ్యవతి, సునిత, మంజుల, పద్మావతి, నజీమ్ సుల్తానా, పద్మావతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రగతికి కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళిక

మొదటి పేజీ తరువాయి..

గుంతల నిర్మాణం, కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు పురోగతి తదితర అంశాల పై సెక్రటేరియట్ లో వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, సీతక్క ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ల కోసం చేపట్టే భూసేకరణలో ఇండ్లు పోయిన వారికి ఇండ్లు, భూమి కోల్పోయిన వారికి భూమి అందించే దిశగా కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో నిర్దిష్ట గడువులో ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ పనులు పూర్తి చేయాలన్నారు. ఐఆర్ఆర్ ఫేస్ 1 పనులు చేస్తూనే, ఫేజ్ 2 పనులకు నోటిఫికేషన్ ఇవ్వాలని, తద్వారా సమయం వృధా కాదని మంత్రి అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం తలెత్తకుండా రోడ్డు పనులు కొనసాగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ కు ఇబ్బంది కలగకుండా ఆర్వోబిలు, ఆర్ యుబిల నిర్మాణం చేపట్టాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి లో అమలు చేస్తున్న విధానాలను అధికారులు అధ్యయనం చేయాలని సూచించారు. వరంగల్ నగర అవసరాలకు అనుగుణంగా రెస్క్యూ టీంలను సన్నద్ధం చేయాలి. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ లో పనిచేసే సిబ్బంది సంఖ్య పెంచాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే వారికి డబుల్ బెడ్ రూంలను అందించే దిశగా కార్యాచరణను వేగవంతం చేయాలి అని అధికారులను ఆదేశించారు. నర్సంపేట మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. వచ్చే అకాడమిక్ ఇయర్ లోగా క్లాసులు ప్రారంభించే దిశగా కార్యాచరణను అమలు చేయాలన్నారు. డాక్టర్లకు ఆర్థిక ప్రోత్సాహకాలను కల్పించే విషయాన్ని పరిశీలించాలని, తద్వారా వారు స్థానికంగా ఉండేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. ఎంజిఎం లో పనిచేసే జూనియర్ డాక్టర్లకు కేటాయించిన హాస్టల్ దుస్థితిని అధికారులు మంత్రికి వివరించగా, వారి నివాసానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఇందుకు గాను ప్రభుత్వ భవనాలను పరిశీలించాలని సూచించారు. ఎంజిఎంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ నిమిత్తం అందుబాటులో ఉన్న



డయాలసిస్ యూనిట్లు, రోగుల బంధువులు సేద తీరడానికి కల్పిస్తున్న సౌకర్యాల పై మంత్రి సురేఖ ఎంజిఎం సూపరిండెంట్ చంద్రశేఖర్ ను ఆరా తీశారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని ఎకో టూరిజం పాలసీని రూపొందించాలని మంత్రి ఫారెస్టు అధికారులకు సూచించారు. ఇనుప రాతి గుట్టను ఎకో టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేయాలి. ట్రెక్కింగ్, నైట్ క్యాంపెయినింగ్, వాచ్ టవర్, టూరిస్టులు సేద తీరేందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని, వరంగల్ మాస్టర్ ప్లాన్ పై జరిగిన చర్చలో మంత్రి సురేఖ అధికారులకు పలు సూచనలు చేశారు. హెల్త్ సిటీ, ఫార్మా సిటీ, మ్యానుఫ్యాక్చరింగ్, ఐటి, ఎకో టూరిజం, విద్య, లాజిస్టిక్ పార్క్ ఇలా పలు జోన్ లుగా నగరాన్ని అభివృద్ధి చేస్తూ, విస్తరించాలని, 2050 ని దృష్టిలో పెట్టుకొని వరంగల్ సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ ను సిద్ధం చేస్తున్నందున ఆనాటికి వచ్చే సాంకేతికంగా వచ్చే మార్పులను దృష్టిలో పెట్టుకొని ప్లాన్ ను అభివృద్ధి చేయాలని దిశానిర్దేశం చేశారు. నగరాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని కూడా పరిధిని విస్తరించాలన్నారు. జక్కలొద్దిలో ప్రభుత్వ ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకొని ఫెన్సింగ్ చేయించాలని తెలిపారు.తెలంగాణ ఉనికికి మారుపేరుగా నిలిచే కాళోజి కళాక్షేత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు. కాళోజి జయంతి లోగా కాళోజీ కళాక్షేత్రం పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. గడువులోగా పనులు పూర్తి చేయకపోతే క్రమశిక్షణా చర్యలుంటాయని అధికారులను హెచ్చరించారు. మరోసారి సమావేశమయ్యే నాటికి ఆయా శాఖల అధికారులు పూర్తి సమాచారంతో రావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.



## గీసుగొండ మండల ప్రత్యేక అధికారిగా డి.సురేష్

గీసుగొండ జులై 4 మేజర్ న్యూస్ (సూర్య): ఎంపీపీ పదవీ కాలం ముగిసినందున గీసుగొండ మండల ప్రత్యేక అధికారి గా యస్సీ కార్పొరేషన్ ఈడి డి.సురేష్. బాధ్యతలు స్వీకరించారు. అధికారులు, ప్రజల సహకారంతో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండల ప్రజాపరిషత్ సిబ్బంది నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారి సురేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## వీర తెలంగాణ విప్లవ అగ్నికణం

### తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి




తొర్రూరు జూలై 4 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలో సి పి యం జిల్లా నాయకులు బొమ్మరబోయిన వెంకన్న ఆధ్వర్యంలో సంగం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం దగ్గర దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సి పి.యం.మహబు బాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ , మిగతా సంఘం నాయకులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించడం జరిగినది.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య



జఫర్‌గడ్, జులై 4 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో బుధవారం ఈరబత్తిని కాంతం అనారోగ్యంతో మరణించడంతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య వారి కుటుంబాన్ని పరామర్శించి ఈరబత్తిని కాంతం పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మండల నాయకులు కన్నా సోమశేఖర్ యూత్ నియోజవర్గ నాయకులు మామిడాల మధు ముఖ్యనాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వరదలు వచ్చినప్పుడు చాపల వేటకు వెళ్లకూడదు

### ఎస్ఐ ఎస్కే తాజుద్దీన్




ఏటూరు నాగారం. జులై 4.మేజర్ న్యూస్ సూర్య : లోతట్టు ప్రాంత ప్రజలు వర్షాలు కురవడం తొ వరదలు వాగులు వంకలు పొంగిపొర్లుతుండడంతో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని. సమీప గ్రామాల ప్రజలు . జాలర్లు. ఎవరు కూడా చాపల వేటకు వెళ్లకూడదని ఏటూరు నాగారం ఎస్సు .ఎస్కే తాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని జంపన వాగు .గోదావరి వరద తీర ప్రాంతాలను గురువారం సందర్శిం చారు. చాపల వేటకు వెళ్లిన వారితో సమావేశం ఏర్పాటు చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోరుగా వానలు కురుస్తుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తడిసిన కరెంట్ పోల్స్. తడిసిన గోడలు. ముట్టుకోవద్దని అన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందినీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో సివిల్ . సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

### నీట్ విద్యార్థుల సమస్యపై ప్రధాని మోడీ స్పందించకపోవడం సిగ్గుచేటు



జఫర్ గడ్, జులై 4 మేజర్ న్యూస్ (సూర్య): నీట్ పేపర్ లీకేజ్ పై రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన బందు మండలంలో విజయవంతమైంది. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలను బంద్ చేయించారు. ప్రధాన మంత్రి మోడీ స్పందించకపోవడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ విమర్శించారు. గురువారం స్థానిక జఫర్గడ్ మండల కేంద్రంలో జరిగిన భారత్ బంద్ లో పాల్గొని మాట్లాడాతూ. దేశవ్యాప్తంగా నీట్ సమస్యతో 24 లక్షల మంది విద్యార్థులు వారి భవిష్యత్తు చిక్కుల్లో పడిందని ఆవేదన చెందుతుంటే కనీసం దేశ ప్రధాని స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. వైద్య విద్యలో ఇంత పెద్ద అవినీతి జరగడం, దీనిలో అధికారుల పాత్ర కూడా ఉందని, వారిపైన కఠిన మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు పరిధిలో నీట్ పరీక్ష అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కరీంనగర్ ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ నీట్ విద్యార్థుల పై స్పందించకపోవడం ఏమాత్రం విద్యార్థులు సహించ బోరన్నారు. పదోవ తరగతి ప్రశ్నపత్రం లీకేజీ జరిగినపుడు బండి సంజయ్ విద్యార్థులకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఎక్కడికి అక్కడ బండి సంజయ్ ని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షా మళ్లీ నిర్వహణ చేయాలన్నారు. ఎస్ ఎను రద్దు చేయాలని డిమాండ్ చేశారు నష్టపోయిన విద్యార్థులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భారత్ బంద్ ను విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజలు సహకరించారని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు అర్జున్,శ్రీకాంత్,చరణ్,చంటి తదితరులు పాల్గొన్నారు.



### ఉమా రామలింగేశ్వర స్వామి, శివాలయంలో ఆలయ శిఖర, ధ్వజ స్తంభ వార్షికోత్సవం సందర్భంగా

## ప్రత్యేక పూజా కార్యక్రమాలు



ఏటూరునాగారం. జులై 4 మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం లోని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో, గురువారం ఆలయ శిఖర, ధ్వజ స్తంభ వార్షికోత్సవం సందర్భంగా,చైర్మన్ మడుగురి ప్రసాద్ ,డైరెక్టర్ల ఆధ్వర్యంలో అర్చకులు రాజ్ కుమార్, స్వామి వారికి సహస్ర ఘటాభిషేకం, ధ్వజ స్తంభం వద్ద వేద మంత్రోచ్చారణల తో,ప్రత్యేక పూజలు, నిర్వహించారు.సమీపంలోని జంపన్న వాగులోని నీరుని భక్తి శ్రద్ధలతో తీసుకొని వచ్చి భక్తులు ఘటాభిషేకం చేసి తన్మయత్వం పొందారు.వర్షాలు కురిసి,పంటలు సమృద్ధిగా పండాలని,కుటుంబ సభ్యులు ఏళ్ల వేళలా సంతోషం గా ఉండాలని,గ్రామానికి మంచిని చేకూర్చాలని,దాన్యాది రాశులలో రైతులు సంతోషంగా ఉండాలని,ఆయురు ఆరోగ్యాలతో,అష్ట ఐశ్వర్య లంతో కలకాలం జీవించాలని ,స్వామివారిని వివిధ రకాల మొక్కులతో ఉమా రామలింగేశ్వర స్వామిని వేడుకొన్నారు. ఆలయాన్ని వేకువజామున శుద్ధి పరిచి,పూల దండలతో అలంకరణ చేశారు,విచ్చేసిన భక్తులకు అర్చకులు రాజ్ కుమార్ తీర్థ ప్రసాదాలు అందజేశారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ మడుగురి ప్రసాద్,డైరెక్టర్ లు తిరుపతి, రాంలాల్, కిరణ్ ,లతోపాటు పాపన్న, వేణుగోపాల్ లాహోటి,భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, శ్రీ దొడ్డి కొమరయ్య

### అదనపుకలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మాహేందర్ జీ



ములుగు, సూర్య ప్రతినిధి జులై 4 (మేజర్ న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉద్యమ కారుడు తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమరయ్య అని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మాహేందర్ జీ ఆన్నారు. బుధవారం శ్రీ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి పురస్కరించుకొని సంక్షేమ భవన్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో శ్రీ దొడ్డి కొమరయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మాహేందర్ జీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణం, తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్యఅని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి , కలెక్టరేట్ అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ రాజ్ కుమార్, దోడ్డి కొమరయ్య వారసుడు మేకల మహేందర్, ముంజాల బిక్షపతి, సంక్షేమ భవన కార్యాలయ సిబ్బంది, బిసి వెల్ఫేర్‌శాఖా ఉద్యోగులు సరిత, మానస, రేణుక, కుమారస్వామి, ప్రతాప్, జి.గోపాల్ చారి, రత్నాకర్. నాలుగవతరగతుల ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సరఫరాలో అంతరాయం

కన్నాయిగూడెం, జులై 04(మేజర్ న్యూస్ సూర్య): వచ్చే నాలుగు రోజుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ అధికారులు గురువారం రోజున పత్రికా ప్రకటన విడుదల చేశారు.. డీఈ ఎలక్ట్రికల్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం నుండి కన్నాయిగూడెం వరకు 33కేవీ లైన్ లో మరమ్మత్తుల కారణంగా 05/07/2024 నుండి 08/07/24 వరకు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ స్వామి తెలిపారు.వాతావరణంలో మార్పులు వర్షం వంటివి సంభవించినచో పని మరుసటి రోజుకు వాయిదా వేయడం జరుగుతుందన్నారు. కావునా మండల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని పత్రికా ప్రకటనలో కోరడం జరిగింది.

## రోడ్లపై వాహనాలు నిలుపరాదు

### ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్




ఏటూరునాగారం. జులై 4.మేజర్ న్యూస్ సూర్య: రోడ్లకు ఇరువైపులా వ్యాపార సముదాయాలు ముందు ద్విచక్ర వాహనాలు ఆటోలు ఇతర వాహనాలు నిలుపకూడదు నీ ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. బస్టాండు ప్రాంతంలో రోడ్డు ఇరువైపులా వ్యాపార సముదాయాల ముందు వాహనాలు నిలిపిన వాహనా దారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇష్టం వచ్చినట్లు ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని. ఉన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ .సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు రడపాక రాయల్ భీమ్ ఎంపిక



జఫర్ గడ్, జులై 4 మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా కేంద్రంలోని మిని స్టేడియంలో జరిగిన అండర్ ఎయిట్ ఇయర్ జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించగా పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు మండలంలోని తమ్మడపల్లి (జీ) గ్రామానికి చెందిన 4వ తరగతి విద్యార్థి రడపాక రాయల్ భీమ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్ తెలిపారు.జిల్లాస్థాయిలో నిర్వహించిన పలు పోటీలలో రన్నింగ్, 50 మీటర్స్, 300 మీటర్స్, స్టాండింగ్ జంప్ కాంపిటీషన్లలో అన్నిపోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని పొందాడని. ఈ సందర్భంగా ప్రథమ స్థానం పొందిన రాయల్ భీమ్ కు ఉపాధ్యాయులు, జిల్లా అధికారులు అభినందనలు తెలియజేశారు.యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల తమ్మడపల్లి (జీ)లో నాలుగో తరగతి చదువుతున్న రాయల్ భీమ్ జులై ఏడవ తేదీన హైదరాబాద్ గచ్చిబౌలి లో రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. చిన్న వయసులో క్రీడల పట్ల ఆసక్తిని కనబరిచడం, అన్ని పోటిల్లో మొదటి స్థానం రావడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ రాయల్ భీమ్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ ప్రశాంతం




నర్సింహులపేట జూలై 4 సూర్య మేజర్ న్యూస్: ఎన్ ఎస్ యు ఐ విద్యాసంస్థల బందు ప్రశాంతం. భారతదేశవ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చిన విద్యార్థి సంఘాల బందు నర్సింహులపేట మండల కేంద్రంలోని ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రశాంతంగా విద్యార్థులు తరగతులు బహిష్కరించారు. అఖిలభారత విద్యార్థి సంఘాల కమిటీ పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు తరగతులు బహిష్కరించి భారీ ర్యాలీగా అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ సందర్భంగా మండల ఎన్ఎస్యుఐ అధ్యక్షులు ఆవుల దిలీప్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష పేపర్ అక్రమాలతో విద్యార్థులు అన్యాయాలకు గురి అయ్యారని తక్షణమే దీనికి బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని మరల పకడ్బందీగా నిట్ పరీక్షలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఎన్డీఏ కూటమి అధికారంలో ఉన్నన్ని రోజులు విద్యార్థులకు అన్యాయమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అవినీతి కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు విద్యార్థులు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఉద్యమాలతోనే పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. పరీక్షలు కూడా పకడ్బందీగా నిర్వహించని కేంద్ర ప్రభుత్వం పరిపాలన ఏ విధంగా కొనసాగిస్తుందో చూడాలనివారన్నారు. నిత్యం మతోన్మాదంతో దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారని విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా విద్యార్థులు దండు కట్టవలసిన అవసరం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

యూత్ కాంగ్రెస్ మండల కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిర్ర సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నేతలు ఎన్ ఎస్ యు ఐ ఇతర ప్రజాసంఘాల నాయకులు దోమల యాద గిరి రేఖ అనిల్ కుమార్ యాదవ్ నిమ్మల శ్రీను కాసా యాకయ్య యరనాగి శ్రీకాంత్ ఆవుల ఉదయ్ సోమేష్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటానికి దొడ్డి కొమరయ్య తొలి అమరత్వమే స్ఫూర్తి

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి




కురవి జూలై 4,మేజర్ న్యూస్ (సూర్య): దొడ్డి కొమరయ్య తొలి అమరత్వంతోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఉవ్వెత్తున ఎగిసిపడి తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయక మైనదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు గురువారం సిపిఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం లో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నిర్మూలన కోసం, ఆనాటి నైజాం సర్కార్, దొరలు దేశ్ ముఖ్ కబంధహస్తాల నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేయడానికి, బాంచన్ దొర అనే ప్రజలచే బంధూక్ లు పట్టించి నడిపించిన ధీరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు.కడివెండి గ్రామంలో ఆనాటి విసునూర్ దేశ్ ముక్ రామచంద్రారెడ్డి ఆగడాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వం లో గ్రామ రక్షక దళాల పేరుతో గుత్పల సంఘాన్ని ఏర్పాటు చేసుకొని ఊరేగింపుగా వస్తున్న ప్రదర్శన పై దేశ్ ముక్ గుండాలు తూటాల వర్షం కురిపించడంతో ముందువరుసలో ఉన్న దొడ్డి కొమరయ్య రక్తాన్ని చిందించి నేలకొరిగిన తొలి అమర వీరుడిగా చరిత్ర పుటల్లో పేరుగాంచిందని అన్నారు.దోపిడీ, పీడన రూపం మార్చుకొని బడుగు బలహీన వర్గాల వారిని అనేక రకాలుగా పీడితులు తాడితులుగా అణగదొక్కబడుతున్నారని నేటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు గానే పరిగణిస్తున్నారని, దొడ్డి కొమరయ్య ఏ లక్ష్యసాధన కోసమైతే పోరాడాడు వాటి లక్ష్యం నేటికీ నెరవేరలేదని,అసమానతలు లేని సమాజం కోసం దొడ్డి కొమరయ్య వీరత్వం స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,తురక రమేష్, దూది కట్ల సారయ్య నిలుగొండ నాగేశ్వరరావు కొలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీని సన్మానించిన గ్రామస్తులు

కాటారం, జూలై 04, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం దామరకుంట ఎంపిటిసి బాసాని రవిని గ్రామస్తులు శాలువతో సన్మానించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో ఎంపీటీసీ చేసిన సేవలను పలువురు కొనియాడారు. గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎంపిటిసికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కరోనా వంటి విపత్కరమైన పరిస్థితులలో సైతం కరోనా సోకిన వారికి ఆర్థిక సాయం అందించిన విషయం గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తోట జగన్, బండం రాకేష్, బొమ్మ రాజు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యులపై దాడులను నిలిపివేయాలి

## సీఎం,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేత



కేసముద్రం, జూలై 4 ,మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ లపై తెలంగాణ, జాతీయ వైద్య మండలి నిర్వహిస్తున్న దాడులను నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్పన పల్లి గ్రామంలోని ఆయన స్వగృహానికి విచ్చేసిన సీఎం,ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి ఆర్.ఎం.పీ, పీ.ఎం.పీలు బుధవారం రాత్రి వినతి పత్రం అందజేశారు. ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యులు తమ తమ గ్రామాలలో ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు తమ పరిధిలోనే అందిస్తున్నారని,జాతీయ,తెలంగాణ వైద్య మండలి ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్లపై చేయడం దాడులు నిర్వహించడం, ఇలాంటి దాడులు పరిధి దాటని గ్రామీణ వైద్యుల పై ప్రభావం చూపెడుతుందని, దాడులను ఆపి నిందితులను మాత్రమే శిక్షించాలని వినతి పత్రంలో కోరారు. ప్రాథమిక వైద్యం సైతం మీరు చేయొద్దని తనిఖీ బృందాలు అనడం సబబుగా లేదని సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడైనా గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలినప్పుడు గ్రామీణ వైద్యులు అప్రమత్తమై ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ పరిసరాల పరిశుభ్రత పై చైతన్య పరుస్తూ మెరుగైన సేవలు అందించారని అన్నారు. కోవిడ్ మహమ్మారి వచ్చినప్పుడు సైతం తమ ప్రాణాలు లెక్కచేయకుండా ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించిన ఘనత కూడా గ్రామీణ వైద్యులదే అన్నారు. జాతీయ,రాష్ట్ర వైద్య కార్యక్రమాలను ప్రజలకు వివరించి,ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కృషి చేస్తున్నారని, గత ప్రభుత్వం వైద్యులందరికీ పారామెడికల్ బోర్డు ద్వారా రూ.200 డీడీ చలాన్లతో తీసుకొని గ్రామీణ వైద్యులందరికీ వైద్య శిక్షణ ఇచ్చి గుర్తింపు ఇవ్వలేదని, ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామీణ వైద్యులందరికి గుర్తింపుని ఇవ్వాలని సీఎం,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని గ్రామీణ వైద్యులు కోరారు. ఈ సందర్భంగా సీఎం, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తమకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈకార్యక్ర మంలో సంఘం మండల అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, కార్యదర్శి పూర్ణ కంటి భాస్కర్,జిల్లా కార్యదర్శి ఉప్పుల ఏకాంతం, టీ వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### గ్రామ గ్రామాన ఆత్మగౌరవ పథకాలను ఎగురవేయాలి

### రాష్ట్ర కార్యదర్శి మురళీ మాదిగ

పరకాల రూరల్ జూలై 4 మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు గ్రామ గ్రామాన ఆత్మగౌరవ పథకాలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి మురళీ మాదిగ అన్నారు . పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నవీన్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పరకాల మండల ఇన్చార్జి మురళి మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా ఘనంగా నిర్వహించాలని మహనీయులను మరియు మాదిగ అమరవీరులను స్మరించుకుంటూ జెండాలు ఎగురవేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో.బరిగేల



కుమార్ మాదిగ.కేత పాక శంకర్ మాదిగ.రావుల అశోక్ మాదిగ .పెండేల ప్రవీణ్ మాదిగ.పెండేల తిరుపతి మాదిగ .కర్రె కుమార స్వామి మాదిగ .శ్రీను మాదిగ.తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి




**పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి**

**నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై సిబిసిఐడితో విచారణ చేపట్టాలి**

**ఏఐఎఫ్ డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్**

**విద్యాసంస్థల బంద్ విజయవంతం**

చెన్నారావుపేట జూలై 4 (సూర్య మేజర్ న్యూస్): ఏ ఐఎఫ్ డిఎస్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. చెన్నారావుపేట మండలంలో ఏఐఎఫ్ డిఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ చేయడం జరిగింది. అనంతరం ఏఐఎఫ్ డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు అవుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఇప్పటివరకు కల్పించలేదన్నారు. దీంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మెగా డీఎస్సీని నిర్వహించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని విద్య హక్కు చట్టాన్ని అమలు చేస్తూ ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించాలనిప్రభుత్వ యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, గురుకులాలకు సొంత భవనాలు కేటాయించాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని, ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలో ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. మండలాలకు రెగ్యులర్ ఎంఈఓ లను నియమించాలని మోడల్ స్కూల్లలో ఆరవ తరగతి నుంచి విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని కోరారు. నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై సిబిసిఐడితో విచారణ చేయించాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రూ. 7100 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ మండల కన్వీనర్ పెరుక వంశీ, రాజు, రాకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎంఆర్ పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

# ఘనంగా నిర్వహించండి

### ఎంఆర్పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ



పరకాల, జూలై 04, మేజర్ న్యూస్: ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జూలై 7 వ తేదిన గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల మురళి మాదిగ పిలుపు నిచ్చారు. గురువారం పరకాల నియోజకవర్గ పరిధిలోని పరకాల పట్టణం మాదారం కాలనీలో ఎంఆర్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి, పరకాల మండల ఇంచార్జ్ జిల్లెల్ల మురళి మాది గ హాజరై న్నారు. ఈ సందర్బంగా జల్లెల్ల మురళి మాదిగ మాట్లాడుతూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 07 ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించు కొని గ్రామ గ్రామాన మాదిగ జాతి ఆత్మగౌరవ పతాకాలను ఎగరేయాలని పిలుపు నిచ్చారు. ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో ప్రారంభమైన ఎంఆర్పిఎస్ ఉద్యమం అంచలంచలుగా ఎదుగుతూ జాతి లక్ష్యంతో పాటు సమాజంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద వర్గాల పక్షాన నిలబడి ఉద్యమం చేస్తున్న కుల సంఘం కేవలం ఎంఆర్పిఎస్కే దక్కుతుందన్నారు. ఎంఆర్పిఎస్ ఆవిర్భవ వేడుకలు పురస్కరించుకొని గ్రామ గ్రామాన ఎంఆర్పిఎస్జెండాలు ఎగుర వేయాలన్నారు. సమావేశంలో నగెల్లి సంతోష్ మాదిగ, జిల్లెల్ల సంపత్ మాదిగ, దుప్పటి మహేందర్ మాదిగ, కోయిల రవి డబ్బాలు, పెండెల శ్రవణ్ మాదిగ, జన్ను స్వామి మాదిగ, కొయ్యడ సన్నీ మాదిగ, జిల్లల మాదిగ పాల్గొన్నారు.

# రామన్నగూడెం గ్రామంలో విషాదం

నర్సింహులపేట జులై 4 సూర్య మేజర్ న్యూస్. రామన్నగూడెం లో విషాదం బర్త్ డే వేడుకలో అస్వస్థతకు గురి.ఇద్దరు యువకులు మృతి ఎస్ ఐ గండ్రతి సతీష్.మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన ముగ్గురు స్నేహితులు శ్రావణ్,రహీం పాషా, ఉపేంద్ర చారి గత నెల పదో తారీకు బర్త్ డే సెలబ్రేషన్ చేసుకున్న స్నేహితులు కల్లు,మద్యం సేవించి వారం తర్వాత ముగ్గురు స్నేహితులు తీవ్ర ఆస్వస్థత గురికాగా మహబూబాబాద్ ప్రైవేట్ నందు అక్కడి నుండి ఖమ్మం హాస్పటల్ నందు అక్కడ నుండి హైదరాబాద్ యశోద హాస్పిటల్ అక్కడి నుండి డాక్టర్ సలహా మేరకు నిమ్స్ హాస్పటల్ కి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఇద్దరు స్నేహితులు మరణించారు మరొకరి పరిస్థితి విషమంగా ఉందని బోగోజు శ్రావణ్ తల్లి జయప్రద ఫిర్యాదు మేరకు మృతుల మరణం పై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చెయ్యగా స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రి తరలించారు. ఫారెన్సిక్ ల్యాబ్ రిపోర్టును బట్టి మృతికి కారణం తెలుసుకుంటామని ఆయన అన్నారు. ఆరోజు ఏం జరిగింది అనే కోణంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

### పరకాల జడ్పిటిసి వైస్ ఎంపీపీని సన్మానించిన చల్లా



పరకాల రూరల్ జూలై 4 మేజర్ న్యూస్: మండల ప్రజా ప్రతినిధుల అధికారుల సహకారంతో పరకాల మండలం ఎంతో అభివృద్ధి చెందిందని అందరి ఆదరాభిమానాలే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లిందని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి స్వగృహం నందు పరకాల మండల జెడ్పిటిసి సిలువేరు మొగిలి మరియు మండల వైస్ ఎంపీపీ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి. పదవి కాలం ముగిసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలవగా వారిని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఘనంగా శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలి యజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేసుకోవడం జరిగిందని రాబోయే ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా పని చేసి పదవులు పొందాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించాలని అన్నారు.

# దొడ్డి కొమురయ్యయ్య ఆశయ సాధన కోసం పోరాడుదాం

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య



జఫర్ గడ్, జులై 4 మేజర్ న్యూస్ (సూర్య): దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పోరాడుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాట్లాడుతూ దున్నేవాడికి భూమి కావాలని, వెట్టిచాకి విముక్తి కోసం, దొరలు జమీందారులు, ఎదిరించి ఎర్రజెండాల నాయకత్వం పోరాడుదాం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో రైతులకు పది లక్షల భూమి పంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోకాట సుధాకర్, ఎస్.కె ఇక్బాల్, నల్ల తీగల శ్రీనివాస్ ,బంగారు చిరంజీవి, సిద్ధం సోమన్న, సాకి నర్సింగ్, తాటికాయల రేణుక, మారేపల్లి బాబు ,వెంకటేష్,నల్ల తీగల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓవర్ లోడింగ్తో దెబ్బతింటున్న రహదారులు

## పట్టించుకోని అధికారులు



వెంకటాపురం నూగూరు జులై 4 సూర్య మేజర్ న్యూస్ : రహదారి భద్రత, రహదారుల సామర్థ్యానికి ఓవర్ లోడింగ్ ప్రధాన సమస్యగా మారింది. ఇసుక, రవాణా వాహనాల ఓవర్ లోడింగ్ వల్ల రహదారులు చిద్రమవుతున్నాయి. అసలే అంతంత మాత్రంగా ఉన్న రహదారులు భారీ వాహనాలల్లో సామర్ధ్యానికి మించి ఇసుక రవాణా చేస్తుండటంతో మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంలా మారింది. వెంకటాపురం మండలం నుండి చర్ల మండలం వరకు మధ్యలో ఉన్నరహదారి పైనిత్యం వేలాది వాహనాల్లో సరుకు, రవాణాతో పాటు ఇసుక, గ్రానైట్, ఐరన్, ఇతర భారీ సామాగ్రిని తరలిస్తున్నారు. ముఖ్యంగా ఇసుక లారీలు, భారీ ట్రైలర్లు, కంటైనర్లలో సామార్థ్యానికి మించి సరుకును రవాణా చేస్తున్న పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక వాహనాల్లో భారీగా ఓవర్ లోడ్తో ప్రయాణం సాగిస్తున్నా అధికార యంత్రాంగం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో రహదారి భద్రతతో పాటు రహదారుల పరిస్థితి రోజురోజుకీ అధ్వానంగా మారుతున్న పరిస్థితులు ఉన్నాయి. ఒక్కొక్కసారి ఓవర్ లోడ్తో వెళ్తున్న ఇసుక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు కారణమవుతూ ప్రాణాలు హరిస్తున్న ఘటనలు కోకొల్లలుగా ఉన్నా అధికార యంత్రాంగం ఈ అంశంపై ఏమాత్రం దృష్టి సారించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.





## వేముల వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించిన గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం

ఇనుగుర్తి, జూలై 04, మేజర్ న్యూస్ (సూర్య) : ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన వేముల వెంకటయ్య బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం అధ్యక్షులు కూటికంటి మధు మరియు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వెంకటయ్య కుమారులు భిక్షపతి, రమేష్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ విషయం తెలుసుకున్న భారత దేశ వాలీబాల్ మాజీ కెప్టెన్ కన్న వెంకటనారాయణ వెంటనే స్పందించి వెంకటయ్య దహన ఖర్చుల కోసం 3000/- పంపించడం జరిగింది. డబ్బును గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం అధ్యక్షులు కూటికంటి మధు కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షులు ఉమ్మగాని మల్లయ్య,(ఐఖ చైర్మెన్ దీకొండ వెంకన్న సమక్షంలో వెంకటయ్య కుమారులు భిక్షప తి, రమేష్ లకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గండి అశోక్,కోశాధికారి వేముల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కందునూ రి శ్రీను గండు అజయ్,కెజికెఎస్ నాయకులు బండారి వెంకన్న,బుర్ర ఉప్పల య్య,గండు నాగన్న,కోరుకొండ సాంబ య్య, గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం సంయుక్త కార్యదర్శు లు వేముల వీరేష్, బుర్ర సందీప్, కూటికంటి కిరణ్ కార్యవర్గ సభ్యులు బుర్ర మధు,కూటికంటి ప్రవీణ్,గడ్డం సునీల్ లు పాల్గొన్నారు.

# వైస్ ఎంపీపీకి ఘన సన్మానం

నెక్కొండ,జూలై 4 మేజర్ న్యూస్(సూర్య): అలంకానిపేట ఎంపీటీసీ గా, వైస్ ఎంపీపీ గా కర్పూరం శ్రీనివాస్ అందించిన సేవలు ప్రశంసనీయమని నెక్కొండ మండలం అలంకానిపేట సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి అన్నారు. అలంకానిపేటలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైసీపీని శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మధు ,నాయకులు రాజిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, మాజీ ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య ,వార్డు మెంబర్లు , బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీకటి శ్రీనివాస్ బిజెపి పార్టీ అధ్యక్షులు నీలం ఎలేందర్ ,ఎడ్ల సురేందర్, కాపు సంఘం అధ్యక్షులు మాదాసు సదానందం వివిధ శాఖల కు సంబంధించిన అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. సన్మాన గ్రహీత శ్రీనివాస్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేసే భాగ్యం కలగడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు . మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి పదవులు అక్కర్లేదని ప్రజల మధ్యలో ఉంటూ వారికి కావలసిన సేవలు అందించవచ్చన్నారు.

# నూతన చట్టాలపై ప్రచురించిన పుస్తకాలు అధికారులకు అందచేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్



మహబూబాబాద్, రూరల్, జూలై 4,మేజర్ న్యూస్ (సూర్య):మూడు కొత్త క్రిమినల్ చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, మరియు భారతీయ సాక్ష్యా అధినియం జులై ఒకటో తేదీ నుండి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుండి పంపబడిన 30 పుస్తకాలను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ అధికారులకు అందచేశారు.ఎస్పీ ఆఫీస్ నుండి ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి వద్ద ఈ పుస్తకం ఉంటుందని అన్నారు.కొత్త చట్టాల గురించి పౌరులకు మార్గనిర్దేశం చేసేందుకు జిల్లా పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ పైఈ సమగ్ర బుక్లెట్ ఉంటుందని అన్నారు. కొత్త విధానపరమైన చట్టం క్రింద చాలా ముఖ్యమైన విషయాలను కవర్ చేస్తుందన్నారు. దర్యాప్తు అధికారులు ఒకే రకమైన విధానాలను పాటించేందుకు స్పష్టత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏ.ఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, ఆర్.ఐలు భాస్కర్, సాంబాశివారావు, సోములు,అనిల్, డిసిఆర్బి సిఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

## మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు

## మృతదేహాలను సందర్శించి పూలమాలవేసిన మాజీ జెడ్పిటిసి



నెల్లికుదురుజులై,4మేజర్ న్యూస్ (సూర్య): మృతి చెందిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ గా నిలుస్తుందనినెల్లికుదురు మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారంమండల కేంద్రంలో కోలా లచ్చమ్మ ఎర్రబెల్లి గూడెం సాసైటీ తండాలోబిలావత్ గోవింద్ నాయక్ లుఅనారోగ్యంతో మృతిచెందగావారి భౌతికయాలకు మాజీ జడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితోసీనియర్ కాంగ్రెస్ నాయకులు కిషన్ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,మాజీ సర్పంచ్ బండారిమల్లయ్య,మాజీ ఎంపీటీసీ గుగులోతు నరేష్,కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు హెచ్ మల్లేష్,రత్తి రామ్ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్,అశోక్ రెడ్డి, గుండెబోయినఅశోక్,గుగులోతు చంద్రు,కోలా యాకయ్య ఉన్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

### -ఎన్టీఏ సంస్థను రద్దుచేయాలి
### -మోడీ మౌనం దేశానికి ప్రమాదకరం
### -ఎస్ ఎఫ్ ఐ,ఏఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ
### -ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిలా సహాయ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు



కురవి జూలై 4 మేజర్ న్యూస్ (సూర్య): నీట్ పరీక్షలు రద్దు చేయాలంటూ, బిజెపి నేతృత్వ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ విద్యాసంస్థల బందును విజయవంతం చెయ్యడం జరిగిందని ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి గంధసిరి జ్యోతి బసు అన్నారు. గురువారం కురవి మండల కేంద్రములో ఎస్ ఎఫ్ ఐ, ఏఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ.. దేశంలో నీట్ పేపర్ లీకేజీ అయినా బిజెపి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉందని ఆయన అన్నారు. నీట్ పరీక్ష నిర్వహించే బాధ్యతలను కేంద్రం చేపట్టడం వల్ల నిరంతరాయంగా పేపర్ లీకేజీలపర్వం కొనసాగుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వ రాష్ట్రాలలో మాత్రం పేపర్ లీకేజీ ఎలా అవుతుందని ప్రశ్నించారు పేపర్ లీకేజీ పైన మోదీ మౌనం వహించడం దేశానికి విద్యార్థుల భవిష్యత్ కు చాలా ప్రమాదకరమని అన్నారు. బిజెపి ప్రభుత్వం విద్యార్థినిల భవిష్యత్తుతో చెలగాటమాడుతుందని ఆయన అన్నారు. నీట్ పరీక్షలు నిర్వహించే బాధ్యతల నుండి ఎన్టిఏ సంస్థను తప్పించి, ఆ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలు నిర్వహించే బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ కురవి మండల అధ్యక్షులు కొలిపాక వీరేందర్, ఏఐ ఎస్ ఎఫ్ నాయకులు బానోత్ సాయి కుమార్., ఎస్ ఎఫ్ ఐ నాయకులు శరత్, రంజిత్,ఉపేందర్, సూర్య, ప్రణయ్, విక్రమ్, హరీష్,సమీర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో అభివృద్ధి చేశాం

## పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



పరకాల , జులై 04, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజాప్రతినిధులు,అధికారుల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. గురువారం నియోజకవర్గంలో ని పరకాల, నడికూడా, ఆత్మకూర్, దామెర మండలాల పదవీకాలం ముగిసిన జెడ్పిటిసిలు,ఎంపిపిలు, ఎంపిటిసిలు హనుమకొండలోని వారి నివాసంలో చల్లా ధర్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజా ప్రతినిధుల ను శాలులతో ఘనంగా సన్మానించారు. అనంతరం చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో పదవి విరమణ సహజమేనని అన్నారు. పరకాల నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధిలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమైనదని తెలిపారు . బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని అందులో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ప్రధానమైనదన్నారు. ఉత్తమ సేవలతోనే ప్రజా ప్రతినిధులకు గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. పదవి లేకపోయినా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని, రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు,జెడ్పీటీసీలు,ఎంపీపీలు,వైస్ ఎంపీపీలు,ఎంపీటీసీలు,కో ఆప్షన్ లు తదితరులు పాల్గొన్నారు.





## ఏటూరునాగారంలో దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ విజయవంతం: ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ







ఏటూరునాగారం. జులై 4 మేజర్ న్యూస్ సూర్య : నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల పైన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించాలని జూలై 4వ తేదీన నిర్వహించిన దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్ ఏటూరునాగారం ప్రాంతంలో విజ యవంతం అయ్యిందని విద్యార్థి ,యువజన సంఘం నాయకులు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొచ్చు సంజీవ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బట్ట స్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎటువంటి పరీక్షలు నిర్వహించిన ఆ పోటీ పరీక్షల పేపర్లు లీక్ అవ్వడం విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని మండిపడ్డారు. జూన్ 4వ తేదీన వెలువడిన నీట్ పరీక్ష ఫలితాల్లో అవకతవకలు జరిగాయని వాటిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలకు భరోసా కల్పించాలని విద్యార్థులు గొంతెత్తి నినదిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించకపోవటం సిగ్గుచేటన్నారు. పేపర్ లీకేజీలకు బాధ్యులైన ఎన్ టి ఏ సంస్థ చైర్మన్ ను సస్పెండ్ చేసి చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. పేపర్ లీకేజీలు బిజెపి అధికారంలో ఉన్న ప్రాంతాల్లో ఎక్కువగా జరిగాయని దీనికి సంబంధించిన వాళ్లందరిని కూడా అరెస్టు చేసి విచారణ నిష్పక్షపాతంగా జరిపించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అదే విధంగా నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ లకు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఎన్ టి ఏ సంస్థ నిర్లక్ష్యం వల్ల నష్టపోయిన విద్యార్థులు అందరిని కూడా కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే నీట్ ఎగ్జాం రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని ఈ సందర్భంగా వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలొ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు ముక్కేర ధనుష్ ,ఉప్పతల్ భాను,ఎం సందీప్ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అధ్యక్షులు వద్ది నరేష్, శ్రీరామ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల అభిప్రాయాలు తీసుకుంటున్నాం

### ఐదు ఎకరాలు లోపు ఉన్నవారికి రైతు భరోసా ఇవ్వాలని రైతుల సూచన

### గీసుగొండ ప్యాక్స్ చైర్మన్ రడం శ్రీధర్

గీసుగొండ జూలై 4 (సూర్య మేజర్ న్యూస్): రైతు భరోసా పై సలహాలు, సూచనలు ,అభిప్రాయాలు ఇవ్వాలని గీసుగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు రడం శ్రీధర్ తెలిపారు.ఈ సందర్భంగా రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశం లో రైతులు పాల్గొన్నారు. నిర్వహించారు. అనంతరం ప్యాక్స్ చైర్మన్ రడం శ్రీధర్ మాట్లాడుతూ రైతు భరోసాలో బాగంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేశామని,రైతులు తమ యొక్క సూచనలు, అభిప్రాయాలు తెలిపారని అన్నారు. మెజారిటీ రైతులు 5ఏకరాల్లోపు ఉన్నవారికి రైతు భరోసా ఇవ్వాలని రైతులు సూచించినట్లు ఆయన పేర్కొన్నారు. పురుగు మందులు, ఎరువులు ధరలు తగ్గించాలని రైతులు కోరినట్లు ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మెన్ రడం శ్రీధర్ మాట్లాడుతూ రైతులు ఇచ్చిన సూచనలు ప్రభుత్వానికి పంపిస్తామని,రైతుబంధు విషయంలో రైతుల అభిప్రాయాల సేకరణ జరుగుతుందని ,ప్రతి ఒక్క రైతు తమ వాంగ్మూలం ఇవ్వాలని, త్వరలో రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు.గీసుగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఉన్న 424 మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ కి నాలుగు కోట్ల 57 లక్షలు రూపాయలు మాఫీ జరగనున్నట్లు తెలిపారు.సమావేశంలో ఏ.డి.ఏ సురేష్, ఏవో శ్రీధర్, ఎన్.ఎఫ్.ఎస్. ఎన్ సారంగం,అసిస్టెంట్ జే ఐ శ్రీనివాస్, ప్యాక్స్ వైస్ ప్రెసిడెంట్ నరేందర్,డైరెక్టర్లు సురేష్, రాజేశ్వరరావు, ప్రభాకర్, యాదగిరి, ఏఈఓ లు కోల కావ్య ,విజయ్, అభిజిత్, రజిని పాల్గొన్నారు. రైతులు తదితరులు పాల్గొన్నారు.




## అసమర్ధ ఎన్టిఏను రద్దు చేయాలి

### కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి

### పరకాల పట్టణ, మండలాల్లో విద్యాసంస్థల బంద్ విజయవంతం

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్




పరకాల ,జూన్ 04, మేజర్ న్యూస్: ఇటీవల నెట్ , నీట్ పరీక్షలు రాసి నష్ట పోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని , పి. హెచ్. డి అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని , పాఠశాలల మూసివేత చర్యలు ఆపాలని , కేంద్ర ప్రభుత్వ నిర్వహించిన పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ , వామపక్ష ప్రజాస్వామ్య విద్యార్థి యువజన సంఘాల పిలుపుమేరకు గురువారం దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ లో భాగంగా పరకాల పట్టణ, మండలంలో బంద్ విజయవంతమైనట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ తెలిపారు. ప్రైవేటు విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బందు కు మద్దతు తెలిపి బంద్ లో పాల్గొన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను బైకాట్ చేసి బంద్ విజయవంతం చేసినట్లు కళ్యాణ్ తెలిపారు. కార్యక్రమంలో మడికొండ ప్రశాంత్, పరకాల మండల అధ్యక్షులు బొచ్చు ఈశ్వర్, పరకాల పట్టణ అధ్యక్షులు బొజ్జ హేమంత్, జిల్లా కమిటీ సభ్యులు కోగిల ప్రేమ్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భాధ్యత స్వీకరణ



కురవి జూలై 4 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎమ్. నరసింహ స్వామి కురవి మండల స్పెషల్ ఆఫీసర్ గా గురువారం భాధ్యతలు స్వీకరించారు.

## గుండ్రాత్ పల్లిలో ఉచిత వైద్య శిబిరం




కాటారం, జూలై 04, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గుండ్రాత్ పల్లి గ్రామంలో గురువారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో మండల వైద్యాధికారి మంతెన మౌనిక, వైద్య సిబ్బంది పాల్గొని బీపీ షుగర్ జ్వరంతో బాధపడుతున్న వారిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి తిరుగుతూ వివరాలు తెలుసుకొని రక్తపూతలు, డెంగ్యూ జ్వరాలు ప్రబలకుండా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ నీరు నిల్వకుండా చూసుకోవాలని తెలియజేశారు. అనంతరం దామరకుంట గ్రామంలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గరల్స్ హాస్టల్లో మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి సుమన్, హెచ్ ఈ ఓ తిరుపతి రెడ్డి, హెచ్ వి సరళ, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్త రజిత తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

ములుగు, సూర్యప్రతినిధి జులై 4 (మేజర్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామ పంచాయితీ పరిధిలోని సారంగపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కొద్ది సేపు ముచ్చటించారు. పుస్తకాలు, స్కూల్ యూనిఫాం ఇచ్చారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తరగతి గదులను, పాఠశాల ఆవరణ పరిశీలిస్తూ సమర్ధ నిర్వహణకు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతులు కల్పనతో పాటు పాఠశాలను ఆహ్లాదకకరంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సర్వన్ కుమార్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఆర్ఐ విజయేందర్, తదితరులు పాల్గొన్నారు.





## పాంచాలరాయ స్వామి ఆలయంలో బిజెపి నాయకుల ప్రత్యేక పూజలు

**అమ్మ పేరుతో చెట్టు నాటిన బిజెపి నాయకులు**

**చింతలపల్లి రైల్వే స్టేషన్‌ను శాయంపేటగా మార్చాలని విజ్ఞప్తి**

గీసుగొండ జులై 4 మేజర్ న్యూస్ (సూర్య ): గీసుగొండ మండలం శాయంపేట హావేలి గ్రామంలో భారతీయ జనతా పార్టీ డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా అమ్మపేరుతో చెట్టు నాటడం అనే కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేంధర్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. పెసరు విజయచందర్ రెడ్డి, పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.కాళిప్రసాద్ చేతుల మీదుగా కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ ఆదిమహాక్ష్మి పాంచాల రాయస్వామి వారి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చింతలపల్లి రైల్వే స్టేషన్ ని శాయంపేట గా మార్చలని, పాంచాల రాయస్వామి ఆలయానికి నిధులు కేటాయించాలని గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భిక్షపతి, మండల అధ్యక్షులు జాన్ విక్రమ్,మండల ప్రధాన కార్యదర్శి కొంగర రవికుమార్,జిల్లా కోశాధికారి పగడాల రాజ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్,జిల్లా కార్యదర్శి మోలుగురి శ్రీనివాస్, జిల్లా కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు శేషాద్రి, కక్కేర్ల శ్రీనివాస్ ,కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు బుర్గుల యుగేందర్,కత్తి వెంకన్న, ఆకుల వెంకన్న, కందికొండప్రదీప్,కంబాల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి భారీ షాక్

## పార్టీ వీడిన మాజీ ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్



కమలాపూర్ జూలై 04 మేజర్ న్యూస్ : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి భారీ షాక్ తగిలింది. కమలాపూర్ మాజీ ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్ బిఆర్ఎస్ పార్టీని వీడి మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిన్న జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కష్టకాలంలో బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలని ఎవరు పార్టీని వీడొద్దు అంటూ పరోక్షంగా సూచించారు. 24 గంటలు గడవక ముందే మాజీ ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్ తో పాటు 100 కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ రాజీనామా చేశారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకీ బలంగా మారుతుందని, కమలాపూర్ మండల మాజీ ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్ రాక తో మరింత బలంగా మారుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి అన్నారు. కమలాపూర్ మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుదామని అందరం కలిసికట్టుగా పనిచేసే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు. ప్రణవ్ బాబు మామూలోడు కాదని అతి తక్కువ సమయంలో ఎమ్మెల్యే టికెట్ వచ్చిన 50 వేల పైచిలుకు ఓట్లు సాధించడం మామూలు విషయం కాదన్నారు. ప్రణవ్ బాబు లాంటి వ్యక్తి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు దొరకడం అదృష్టం అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకెళ్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు.

గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే ప్రణవ్ బాబు ద్వారా తన దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్ మాట్లాడుతూ ఐదేళ్లు ఎంపీపీగా కమలాపూర్ మండలాన్ని అభివృద్ధి చేయడానికి అవకాశం ఇచ్చిన మండల ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటాను అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సైనికుడిలా రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు

## మహా అన్నదానం



పర్వతగిరి (జూలై 4 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రాల్లో పర్వతాల శివాలయంలో ప్రతి నెలలో వచ్చే మాస శివరాత్రి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అందులో భాగంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులు మరియు పర్వతగిరి మండల టిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో సుమారు 500 మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని పర్వతగిరి బస్టాండ్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతపల్లి సోమేశ్వరరావు మాజీ ఎంపిటిసి మాడుగుల రాజు కళ్ళన మాజీ సర్పంచ్ చినపాక శ్రీనివాస్ వార్డు సభ్యులు కంటే ఏకాంతం పర్వతాల శివాలయం సభ్యులు చింతల శ్రీనివాస్ మనోహర్ హర్షకుమార్ చిన్న పెళ్లి అజయ్ శివ( దస్రు నాయక్) భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పస్రా సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నేతలు



గోవిందరావుపేట, జులై 4 (మేజర్ న్యూస్ సూర్య) : పస్రా పోలీస్ స్టేషన్ సీఐగా జి రవీందర్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టగా వారిని మండల బిఆర్ఎస్ పార్టీ నేతలు గురువారం కలిశారు. గోవిందరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ నేత ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ రామచందర్, బి మధు, చుక్క గట్టయ్యా, శ్యామల సమ్మిరెడ్డి, జి శ్రీనివాసరావు, నాం పూర్ణచందర్, లకావత్ చందులాల్, అజ్మీర సురేష్, ఉట్ల మోహన్, బత్తుల రాణి,జి వెంకన్న,దర్శనాల సంజీవ, కొండ రమేష్, శ్రీనివాస్ గౌడ్, రాజ్యాలు, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుట్టిన రోజు వేడుకలు



తొర్రూరు జూన్ 4మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు పట్టణ కేంద్రం లో మాజీమంత్రి బి ఆర్ యస్ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి దయాకర్ రావు 68వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వించినారు పార్టీ ఆఫీస్ లో కేక్ కట్ చేసి తొర్రూరు మండల నాయకులు గణం గా నిర్వించారు.ఆర్ బి గ్వెస్ట్ హౌస్ లో పార్టీ నాయకులు యువ నాయకులు ఆధ్వర్యంలో లో రక్త దాన శిబిరం నిర్వ ఇంచి రక్త దానం చేసినారు. తొర్రూరు పట్టణ కేంద్రం లో చకిలేల మణిరాజ్ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం నిర్వ ఇంచినారు. కార్యక్రమం లో పార్టీ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు యం.పి పి తూర్పాటి చిన అంజయ్యా జడ్ పి టీ సి మంగపల్లి శ్రీనివాస్ తొర్రూరు నాయకులు కౌన్సిలర్ లు చాకిలేల నాగరాజ్ అలివేణి. తుర్పాటి రవి జైసింగ్ కుర్ర శ్రీనివాస్ తొర్రూరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీస్.రెడ్డి చకిలేల పనిరాజ్ నరేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కన్నాయిగూడెం మండలం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

### -ఆస్పిరేషనల్ బ్లాక్ మండలంగా కన్నాయిగూడెం ఎంపిక

### -ఘనంగా సంపూర్ణ అభియాన్ కార్యక్రమం ప్రారంభం

### -జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ

కన్నాయిగూడెం, జులై04(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచేందుకు అధికారులు లు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ , నీతి ఆయోగ్ ప్రొఫెషనల్ అధికారిని గాయత్రితో కలిసి కన్నాయిగూడెం ఆస్పిరేషనల్ బ్లాక్ మండలంలో సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లాలో కన్నాయిగూడెం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ మండలంగా ఎంపికైందని దానిలో భాగంగా సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని జూలై 4 వ తేది నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూచించిన ఆరు సూచికలను ప్రామాణికంగా తీసుకొని పూర్తిగా మండలంలో అమలు చేయాలని, ఆస్పిరేషనల్ బ్లాకు ఇన్స్పిరేషనల్ బాక్స్గా మార్చడానికి అన్ని రంగాల్లో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి నీతి ఆయోగ్ సూచించిన 6 సూచికలను మూడు నెలల ప్రణాళికలో 100% అమలుపరచడానికి సంపూర్ణత అభియాన్ మంచి కార్యక్రమం అని పేర్కొన్నారు. నీతి ఆయోగ్ అందించిన సూచికల్లో ముఖ్యంగా వైద్యరంగం, పౌష్టికాహారం, వ్యవసాయం, సాంఘిక సంక్షేమం ఈ నాలుగు రంగాల్లో కన్నాయిగూడెం మండలంలోని ప్రజలకు అందించడానికి నీతి ఆయోగ్ మూడు నెలల సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. వైద్యరంగంలో ప్రతి గర్భిణీ తన మొదటి త్రైమాసికంలో దగ్గర్లో ఉన్న సబ్ సెంటర్లో లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నమోదు చేసుకుని గర్భిణిగా ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పూర్తిగా తెలుసుకోవాలని దీని ద్వారా తల్లి మరియు జన్మించే శిశువు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. 30




సంవత్సరాలు పైబడిన మండలంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి బీపీ మరియు డయాబెటిస్ పరీక్షలు చేసుకుని దానికి సంబంధించిన ఆరోగ్య మరియు వైద్య నియమాలు పాటించి ఆరోగ్యంగా జీవించాలని తెలిపారు. పౌష్టికాహార రంగంలో ప్రతి గర్భిణీ మహిళా ఉన్న అంగన్వాడి తనకు అందించే సప్లమెంటరీ న్యూట్రిషన్ అందుకొని తాను మరియు జన్మనిచ్చే శిశువుకి సంపూర్ణ ఆరోగ్యానికి నాంది పలకడానికి ఈ ప్రోగ్రాం ఉపయోగపడుతుందని, వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రతి ఒక్క రైతు నీళ్లలో ఉన్న లవణాలను గుర్తించి వాటికి సంబంధించి పంటలు వేసుకోవడానికి , వారి వ్యవసాయ భూముల్లో నేల పరీక్షలు చేసి ఆ నేల లో ఉన్న లవణాలను గుర్తించి దానికి తగిన పంట వేసుకొని రైతులకు మంచి దిగుబడి రావడానికి నీతి ఆయోగ్ సాల్వ్ హెల్త్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు.స్థానిక ఆశ్రమ బాలుల పాఠశాలలో ఈ సంపూర్ణ అభియాన్ గురించి వ్యాసరచన పోటీలు మరియు పోస్టర్ కాంపిటీషన్ మరియు క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డీఎంహెచ్ఓ అప్పయ్య, డిడబ్ల్యుఓ స్వర్ణలత లెనిన తదితరులు పాల్గొన్నారు.

# చెరువు మరమ్మతులకు స్పందించిన ఎమ్మెల్యే రేవూరి

### వెనువెంటనే మరమతులు ప్రారంభం

### హర్షం వ్యక్తం చేసిన రైతులు

ఆత్మకూర్ జులై 04,(సూర్య న్యూస్): ఆత్మకూర్ పెద్ద చెరువు కట్ట శిథిలావస్థలో ఉందని విషయం తెలుసుకున్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి స్పందించి విని వెంటనే మరమ్మత్తులకు ఐబీ అధికారులను ఆదేశించారు. కాగా గురువారం మరమ్మతులు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరు చెరువు కట్టను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వెనువెంటనే స్పందించి మరమ్మత్తులకు ఆదేశాలు జారీ చేయడం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు హర్షం వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ జడ్పిటిసి కక్కెర్ల రాజు రాధిక ,ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, పిఏసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి ,పరకాల కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షుడు కటుకూరి దేవేందర్ రెడ్డి, దాసరి బిక్షపతి, మత్స్య శాఖ చైర్మన్ బయ్య తిరుపతి ,ఆత్మకూర్ టౌన్



కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మాజీ సర్పంచ్ నాగలి సామిల్, కుక్కల రఘు, గుండెబోయిన బిక్షపతి, భయ్యా నరేష్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పుల సుదర్శన్, రవి యాదవ్ ,కట్టుకూరి కృష్ణారెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

### యెన్‌టిఎ సంస్థని రద్దు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బంధు మహేందర్

తొర్రూరు జూన్4 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు లో విద్యా సంస్థలు బంద్ సందర్భంగా విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్షలో జరిగిన పేపర్ లీకేజ్ పై అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జి తో విచారణ జరిపించి నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలని ఎన్ టి ఎ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నీట్ విద్యార్థుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరినీ నిరసిస్తూ ఈరోజు విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ రోజు దేశవ్యాప్తంగా విద్య సంస్థల బంద్ ను స్వచ్ఛందంగా విజయవంతం జరిగింది .నీట్ పరీక్షలో పేపర్ లీక్ అవకతవకలు జరిగాయని దేశమంతా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యాన్ని మరవక ముందే మొన్న దేశవ్యాప్తంగా నిర్వహించిన యు జీ సి ఎన్ ఈ టి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడాడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లో మొత్తం 23 లక్షల 33 వేల 297 మంది, యుజీసి-ఎన్ఎటి పరీక్షలో మొత్తం 11 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని, యుజీసి-ఎన్ఎటి రద్దు చేయడం వెనుక నీట్ అవకతవకలను మరిపించడం కోసమేననే అనుమానాలు కలుగుతున్నాయని ఆరోపించారు. నీట్, యుజీసి ఎన్ ఎ టి పరీక్షలో జరిగిన




అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జ్ చేత న్యాయ విచారణ జరిపించాలని పరీక్ష కుంభకోణంకు బాధ్యత వహిస్తూ వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని కేంద్ర పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్ప జెప్పాలని ఆయన డిమాండ్ చేశారు . నేటి బంద్ విజయవంతం పాఠశాలల కళాశాల యజమాన్యం సహకరించి స్వచ్ఛందంగా బంద్ కు సహకరించిన యాజమాన్యాలకు ఉద్యమ వందనాలు మహబూబాద్ జిల్లాలో ఉన్న పాఠశాల కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వము ఉండాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు సాయి కిరణ్ సోయల్ రాజు ప్రదీప్ సురేందర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధిష్టానం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు



ఆత్మకూర్ జులై 04, (సూర్య న్యూస్): పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మంత్రిపదవికి అర్హత గల వారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రం లో పరికరాల వాసు మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు, ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ ప్రతి పనిని వేగవంతంగా పూర్తిచేస్తూ ప్రజల మన్నలను పొందుతున్న పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి మంత్రి పదవి కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వడం వలన శాఖా పరమైన అభివృద్ధి పనులు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో రేవూరి జయపాల్ రెడ్డి, బూర రాజేందర్, అల్వాల రవి పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల ప్రత్యేక అధికారిగా బాలకృష్ణ...!

### ఘనంగా సన్మానించిన అధికారులు



చెన్నారావుపేట జూలై 4 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల ప్రత్యేక అధికారిగా పశుసంవర్ధక శాఖ వరంగల్ జాయింట్ డైరెక్టర్ ఎం. బాలకృష్ణ నియామకమయ్యారు. ఈనెల 3 వ తేదీతో ఎంపీపీల పదవి కాలం పూర్తయింది. దీంతో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి వారి స్థానాల్లో మండల ప్రత్యేక అధికారులను నియమించారు. చెన్నారావుపేట మండలానికి ప్రత్యేక అధికారిగా బాలకృష్ణను నియమించగా ఆయన మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ చాంబర్ లో బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గడ్డం దయాకర్, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజు, ఉపాధి హామీ ఏపీఓ అరుణ, జూనియర్ అసిస్టెంట్ సమ్మయ్య, టైపిస్టు రజిత, పంచాయతీ కార్యదర్శులు రాజ్ కుమార్, శ్రీనాథ్, కంప్యూటర్ ఆపరేటర్ సందీప్ లు పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## నడి కూడ ప్రజా ప్రతినిధులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే



పరకాల రూరల్ జూలై 4 మేజర్ న్యూస్: పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండల ప్రజా ప్రతినిధుల అధికారుల సహకారంతో నడికుడ మండలం ఎంతో అభివృద్ధి చెందిందని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. నేటితో పదవీకాలం ముగిసిన నడి కూడ ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్ వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి మరియు గణపతి రెడ్డిని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి వారి స్వగృహం నందు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పదవి విరమణ ప్రతి ఒక్కరికి సహజమేనని అభివృద్ధి చేసిన వారిని ఎవరు మరువలేరని ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ ప్రజా నాయకుడిగా ముందుకు వెళ్లాలని మళ్లీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ విజయ డంక మోగించే లా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

# మహిళా వనమహోత్సవం

చెన్నారావుపేట జూలై 4 (సూర్య మేజర్ న్యూస్): గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, ఆశాజ్యోతి మండల సమైక్య ఆధ్వర్యంలో మండలంలోని లింగగిరి, తిమ్మరాయిని పహాడ్, పాపయ్యపేట, తదితర గ్రామాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మూడవరోజు మహిళా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం గ్రామాలలో పాఠశాలల విద్యార్థులతో మహిళా సంఘాల సభ్యులు వన మహోత్సవ ర్యాలీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, గ్రామ మహిళలకు రంగోలి పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దయాకర్ మాట్లాడుతూ వన మహో





త్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. అలాగే గ్రామాలలో విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో 1000 సీడ్ బాల్స్ ను తయారుచేసి వృక్ష సంపదను పెంచేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, ఏపీఎం ఈశ్వర్, ఏపీఓ అరుణ, ఈసీ కిషోర్, సీసీలు కట్టయ్య, సుజాత, మంజుల, శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు, వివోఏలు, అంగన్వాడి టీచర్లు, గ్రామ సంఘ లీడర్లు, మహిళలు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

### ఘనంగా సీపీఎం జిల్లాస్థాయి శిక్షణ శిబిరాలు ప్రారంభం

కేసముద్రం,జూలై 4,మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రైతంగ సాయుధ పోరాట స్ఫూర్తి కలిగించిన పోరాట వేగుచుక్క కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అమరత్వం స్ఫూర్తితో ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ఉద్యమించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్లో సిపిఎం రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా పార్టీ జెండాను ఆ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బాల యాకూబ్ రెడ్డి ఆవిష్కరించారు. అమరులకు పార్టీ కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా నాయకులు మార్తినేని పాపారావు అధ్యక్షతన నిర్వహించిన సభలో బండారి రవికుమార్ మాట్లాడుతూ.. నిజం నిరంకుశ పాలనను ఎదిరించడంతో పాటు భూమికోసం,భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటాల్లో రజాకారులను, ముష్కరులను ఎదిరించి తుపాకీ తూటాలకు నెలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. కార్యక్రమానికి హాజరైన సీపీఎం పార్టీ మానుకోట జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. దేశంలో పెరుగుతున్న ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై భారత కమ్యూనిస్టు పార్టీ అనేక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల మధ్య ఉండి పోరాటాలు



నిర్వహించిన సిపిఎం పార్టీ రాబోయే కాలంలో మరెన్నో పోరాటాలు నిర్వహించు కోవడం కోసం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విభజ న చట్టాలు ఇచ్చిన హామీ ప్రకారం బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని,గ్రానైట్ నిల్వలు ఈ జిల్లాలో అధికంగా ఉన్నాయని, అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునుగంటి రాజన్న, సువర్ణపు సోమయ్య ,అలవాల వీరయ్య , జిల్లా నాయకులు మండ రాజన్న, కందునూరి శ్రీనివాస్, సమ్మెట రాజమౌళి,కుంట ఉపేందర్, గాడి పల్లి ప్రేమ, కుర్ర మహేష్, గునిగంటి మోహన్ ,హరినాయక్, బొల్లం అశోక్, దుడ్డెల రామ్మూర్తి, సీతారాం నాయక్, భాగ్యమ్మ, మండల నాయకులు మోడెం వెంకటేశ్వర్లు, చాగంటి కిషన్, జల్లే జయరాజ్, దుండి వీరన్న, నక్క సైదులు, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జులై 7న జరిగే మాదిగల మహా జాతరను విజయవంతం చేయాలి



వరంగల్ జులై 4 మేజర్ న్యూస్ (సూర్య) ; కాశిబుగ్గ అంబేద్కర్ విగ్రహం నందు హలో మాదిగ చలో ఈదుముడి కరపత్రాల లను ఆవిష్కరించినట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. కాశిబుగ్గ అంబేద్కర్ విగ్రహం నందు ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి , ఎమ్మార్పీఎస్ మాదిగ రాజకీయ పోరాట సమితి,ఎమ్మార్పీఎస్ మాహాజన పోరాట సమితి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బి ఎన్ రమేష్ కుమార్ మాదిగ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రపు శ్యామ్ మాదిగ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొక్కల వెంకటస్వామి మాదిగ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినట్లు తెలిపారు.వరంగల్ జిల్లా మీడియా కన్వీనర్ దాసారపు సారన్న మాదిగ మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై జూలై 7న మాదిగల పుణ్యక్షేత్రం ప్రకాశం జిల్లా మండలం నాగులుప్పలపాడు గ్రామం ఈదుమూడిలో జరిగే మాదిగల మహా జాతరను విజయవంతం చేయుట కొరకు మరియు ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాల సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల కుమార్, రాష్ట్ర మీడియా కన్వీనర్ జేరిపోతుల విల్సన్ మాదిగ ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి టి సంపత్ ,మాదిగ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి మామునూరు భాస్కర్ మాదిగ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రాజు మాదిగ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు కరుణాకర్ మాదిగ ,యువజన నాయకులు ఐత అశోక్ ,వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు పసునూరి సుదర్శన్ తదితరులు కలిసి హలో మాదిగ చలో ఈదుముడి కరపత్రాలు ఆవిష్కరించారు.